

రైతు న్యాయం
• MSP యొక్క చట్టపరమైన హామీ
• రైతులకు రుణమాఫీ
• GST రహిత వ్యవసాయం
సమ న్యాయం
• సామాజిక - ఆర్థిక కుల గణన
• 1 సంవత్సరంలోపు అన్ని FRA క్లెయిమ్ పరిష్కారం
శ్రామిక న్యాయం
• MGNREGA కింద 400 రోజువారీ వేతనం
• రూ॥ 25,00,000 వరకు ఉచిత ఆరోగ్య సంరక్షణ
మహిళా న్యాయం
• మహిళలకు 1 లక్ష వార్షిక నగదు బదిలీ
• ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు
యువ న్యాయం
యువతకు ఏడాదికి రూ. 1 లక్ష వేతనం ఖచ్చితమైన మొదటి ఉద్యోగం.
30 లక్షల కొత్త ప్రభుత్వ ఉద్యోగాలు
రూ. 5000 కోట్లతో కొత్త స్టార్టప్ ఫండ్
హస్తం గుర్తుకు ఓటేదాం...
ఐదు న్యాయాలను గెలిపిదాం..
మీలాగే ఓ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి...
ఓ ప్రభుత్వ ఉద్యోగస్తుని కొడుకుగా పెరిగి...
విద్యార్థి, యువజన నాయకుడిగా ఎదిగి...
ప్రజాసేవకే అంకితమైన మీ పాలమూరు బిడ్డగా
నన్ను ఆశీర్వదించండి!
మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించండి.
మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల నమూనా బ్యాలెట్
1
2 చల్లా వంశీచంద్ రెడ్డి
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
హస్తం గుర్తుకే మన ఓటు
పోలింగ్ తేది : 13 మే 2024
సమయం : ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 6 గం. వరకు
- మీ చల్లా వంశీచంద్ రెడ్డి
మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి

మద్యం దుకాణాలు సీజ్

ఆత్మకూరు,మే11: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని మూడు వైన్స్ షాపులను సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే శాశ్వతంగా లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్‌ఐ తెలిపారు. ఎన్నికల అనంతరం మళ్లీ ప్రారంభించుకోవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ ఎండి కదిర్, మహమ్మద్ పాషాలు పాల్గొన్నారు.

పదేళ్లు వంచనకు గురిచేసిన పాలకులను శిక్షించాలి

- ప్రముఖ సామాజిక విశ్లేషకుడు పరకాల ప్రభాకర్


సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్

పాలమూరు, మే11 : పదేళ్లు వంచనకు గురిచేసిన పాలకులను శిక్షించాలని ప్రముఖ సామాజిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం ఫంక్షన్‌హాలులో పదేళ్ల పాలనలో 'ప్రజా జీవితం-దేశ భవిష్యత్తు' అనే అంశంపై రాజ్యాంగ పరిరక్షణ కమిటీ, తెలంగాణ ప్రజా జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ భారత ప్రజలను వంచనకు గురిచేసిందన్నారు. రక్తసంబంధీకుల్లా ప్రేమగా ఉన్న భారత ప్రజల మధ్య మత చిచ్చును రేపి రక్తపాతం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మాటున నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. బీజేపీ ఎన్నికల్లో మతాన్ని అస్త్రంగా ఉపయోగిస్తున్నారని విమర్శించారు. అటువంటి పాలకులను శిక్షించడమా.... మళ్లీ గద్దెనెక్కించడమా ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. మతోన్మాదులను శిక్షించకుంటే వాళ్లు మొత్తం భారత ప్రజలను శిక్షిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో స్త్రీలను వివస్త్రాలు చేయడం, నాగరిక సమాజానికి మాయని మచ్చగా మిగిలిందన్నారు. భారత ప్రజలు మతోన్మాదం నుంచి బయటపడితేనే రాబోయే తరాలకు ఈ దేశంలో జీవించే యోగ్యత కలిగి ఉంటుందన్నారు. ఉర్దూ పత్రిక సంపాదకులు జనాబ్ అమేర్ అలీఖాన్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మనం వేస్తున్న ప్రతి ఓటు దేశ భవిష్యత్తును ప్రతి ఫలిస్తుందని తెలిపారు. తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఎన్నికలు రాజకీయ పార్టీల మధ్యన కాదని, నియంతృత్వ బీజేపీకి సబ్బండ భా రతీయులకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. తెలంగాణ ప్రజా జేఏసీ కో-కన్వీనర్ కె.రవిచంద్ర మాట్లాడుతూ భారత సమాజంలో బీజేపీ వెదజల్లిన విషం కడగడం కోసం అనేక ఏళ్లు పడుతుందన్నారు. పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ యం.రాఘవచారి మాట్లాడుతూ పదేళ్లకాలంలో ప్రజాస్వామ్యవాదులను మేధావులను నిర్బంధం ద్వారా జైల్లో పెట్టారని, ప్రజల వైపు మాట్లాడే అనేకమందిపై ఉపా కేసులు నమోదు చేశారన్నారు. సమావేశంలో టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, నాయకులు హనీఫ్‌అహ్మద్, సుధాకర్, షేక్‌సిరాజ్, షేక్‌అబ్దుల్లా, మౌలానా తాజముల్, షేక్‌అబ్దుల్లా, మౌలానా తాజముల్, జనజ్వాల, లక్ష్మణ్‌గౌడ్, గట్టన్న , మోసిన్‌ఫాషా ఖాద్రి, తిమ్మప్ప, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, పద్మావతి పాల్గొన్నారు.

చిన్నారి గొంతులో ఇరుక్కున్న క్యారెట్ ముక్క

- 48 గంటలు శ్రమించి ప్రాణగండం తప్పించిన వైద్యులు

కొత్తకోట, మే 11 : ఓ చిన్నారి గొంతులో క్యారెట్ ముక్క ఇరుక్కోని ప్రాణ పాయస్థితిలో ఉండగా, వైద్యులు 48 గంటలు శ్రమించి ప్రాణగండం తప్పించిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. శనివారం పట్టణంలోని రాహుల్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి డాక్టర్ హరిన్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోపి ఫిజా (3) రెండు రోజుల కిందట ఇంట్లో క్యారెట్ ముక్కను నోట్లో పెట్టుకుంది. మింగలేక పోవడంతో గొంతులోనే ఇర్కుంది. ఉపిరి ఆడక చిన్నారి అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రాహుల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిశీలించి డాక్టర్ హరిన్‌రెడ్డి తన బృందంతో సీపీఆర్ చికిత్స చేశారు. నోటిలోకి గొట్టం వేసి ఆక్సిజన్ అందించారు. స్కానింగ్‌తో ఏదోముక్క చిక్కునట్లు గుర్తించారు. బ్రాంకో స్కోప్ సహాయంతో ముక్కను తొలగించి వెంటిలేటర్‌పై వైద్యం అందించారు. 48 గంటల అనంతరం ఫిజా ఆరోగ్యం మెరుగు పడడంతో శనివారం డిశ్చార్జి చేశారు. ఫిజాకు పునర్జన్మ ప్రసాదించిన చిన్నపిల్లల డాక్టర్ మనీషారెడ్డి, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట్‌రెడ్డిలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.


క్యారెట్ ముక్కను తొలగించే ప్రయత్నం చేస్తున్న వైద్య బృందం

పీవీటీజీ గురుకుల పాఠశాలలో నేరుగా ప్రవేశాలు

మన్ననూర్, మే11: మన్ననూరు ఆదివాసీ బాలుర గిరిజన గురుకుల విద్యాల యం(పీవీటీజీ)లో 2024-25 విద్యా సంవత్సరంలో 3 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను నేరుగా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి తెలిపారు. ఆసక్తి గల చెంచు విద్యార్థులు నేరుగా ప్రవేశాలు పొందాలని కోరారు.

హత్యాయత్నం కేసులో నిందితుల రిమాండ్

- 24 గంటల వ్యవధిలో కేసును ఛేదించిన పోలీసులు

- వివరాలు వెల్లడించిన ఎస్ఐ శ్రీహరి


సోలీపూర్‌లో హత్యాయత్నం చేసిన నిందితులతో ఎస్ఐ శ్రీహరి

ఖిల్లాఘణపురం, మే11: వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలం సోలీపూర్ గ్రామంలో మంగనూరు చంద్రమ్మపై శుక్రవారం తెల్లవారు జామున హత్యాయత్నం చేసిన కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. నిందితులు మీసాల బాలరాజు, మంగనూరు మహేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం ఎస్ఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మంగనూరు చంద్రమ్మపై హత్యాయత్నం చేసిన సమయంలో కుక్కలు మొరగకపోవడంతో తెలిసినవాళ్లే అఘాయిత్యానికి పాల్పడి ఉంటారనే కోణంలో దర్యాప్తు చేశారు. ఇంటి పక్కనే ఉండే పాలివాళ్లు మంగనూరు గ్యాస్ కుర్మయ్య కుమారుడు నరేష్‌కు కాలికి గాయం కావడంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఆరు నెలల క్రితం గ్యాస్ కుర్మయ్య భార్య సూర్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వరుసగా ఇంటిలో మరణాలు సంభవిస్తున్నాయని గ్యాస్ కుర్మయ్య కుటుంబసభ్యులు గద్దె దగ్గర విచారణ చేయగా పాలివాళ్లు చేతబడి చేస్తున్నారని తెలిపారు. దాంతో మంగనూరు చంద్రమ్మ చేతబడి చేయడం వల్లే కుటుంబంలో వరుస మరణాలు జరుగుతున్నాయని అనుమానించి కుర్మయ్య కుమారుడు మంగనూరు మహేష్ అతడి బావమరిది మీసాల బాలరాజు హత్య చేయడానికి ప్రయత్నించారు. మృతి చెందిన నరేష్ బట్టలు వేసుకుని చంపితే నరేష్ ఆత్మ సంతోషిస్తుందని మంగనూరు మహేష్‌ను కాపలా ఉంచి మద్యం మత్తులో మీసాల బాలరాజు నిద్రలో ఉన్న చంద్రమ్మ నోరు మూసి కమ్మ కత్తితో చెవి, గొంతుపై ఇష్టారీతిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి మృతి చెందిందని భావించి పరారయ్యాడు. దాడికి పాల్పడిన కమ్మ కత్తి, ధరించిన బట్టలను బ్యాగ్‌లో పెట్టి వనపర్తి చెరువులో పడేశారు. పోలీసులు అనుమానంతో వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా చేతబడి చేసిందని చంద్రమ్మపై హత్యాయత్నం చేసినట్లు నిందితులు బాలరాజు, మహేష్ ఒప్పుకున్నారు. హత్య చేయడానికి ఉపయోగించిన కత్తిని , బట్టలను వనపర్తి చెరువు నుంచి పోలీసులు సేకరించారు. కేసును 24 గంటల్లో ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్న కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ శ్రీహరి, కానిస్టేబుల్ లింగం, ఆంజనేయులు, రమేష్, హోంగార్డు శ్రావణ్‌లను ప్రజాప్రతినిధులు, సోలీపూర్ గ్రామస్థులు అభినందించారు.

వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత


నర్వలో పట్టుబడిన నగదుతో పోలీసులు

నర్వ, మే 11 : నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం చౌరస్తాలో శనివారం పోలీసులు, ఎస్ఎస్‌టీ టీమ్ సభ్యులు వాహనాలు తనిఖీ నిర్వహించారు. మహాలక్ష్మి వైన్స్‌కు చెందిన పవన్‌రెడ్డి, శంక్‌రెడ్డిల వాహనంలో రూ. ఏడు లక్షలు నగదు పట్టుబడింది. వైన్స్ షాపునకు చెందిన డబ్బులు అని తెలిపినా ఎలాంటి రశీదు లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి గ్రీవెన్స్ సెల్‌కు పంపినట్లు నర్వ ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

యన్మన్‌గండ్ల సమీపంలో...

నవాబ్‌పేట: మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని యన్మన్‌గండ్ల సమీపంలో శనివారం ఉదయం కారులో తరలిస్తున్న సుమారు రూ. ఐదు లక్షల నగదును ఎన్నికల పరిశీలకులు స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధికి సంబంధించిన కారులో డబ్బు తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో అధికారులు దారి కాచి పట్టుకున్నట్లు తెలిసింది. అయితే కారులో డ్రైవర్ మాత్రమే ఉన్నట్లు తెలిసింది. స్వాధీనం చేసుకున్న డబ్బును జిల్లా కేంద్రానికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే డబ్బు పట్టుబడిన విషయం వాస్తవమేనని స్థానికులు తెలిపారు. కానీ, పట్టుకున్న అధికారులు ఎవరు, పట్టుబడిన డబ్బు ఎంత అనే పూర్తి విషయాలు తెలియాల్సి ఉన్నది.

తనిఖీల్లో మద్యం పట్టివేత

అలంపూర్ చౌరస్తా, మే 11: ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద జాతీయరహదారిపై తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం వివిధ ప్రాంతాలకు తరలిస్తున్న మద్యం పట్టుబడినట్లు ఎస్సై శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. పుల్లూరు గ్రామానికి చెందిన ఈ నరేష్‌గౌడు అనే వ్యక్తి బైక్‌పై తరలిస్తున్న 17.55లీటర్ల మద్యం విలువ రూ.14534లు, నంద్యాలకు చెందిన శివకుమార్‌రెడ్డి అనే వ్యక్తి కారులో తరలిస్తుండగా 18.100లీటర్ల మద్యం విలువ రూ. 11960లు, కర్నూలు నగరంలోని సంతోష్‌నగర్‌కు చెందిన దూదేకుల రసుల్ అనే వ్యక్తి బైక్‌పై పంటపొలాలమీదుగా కర్నూలు వైపు తరలిస్తుండగా 8.640లీటర్ల, రూ.8640లు విలువ గల మద్యం సీసాలను తనిఖీల్లో పట్టుకున్నారు. ఇక ఫ్లయింగ్ స్కాడ్ ఆధ్వర్యంలో ఉండవల్లి మండల కేంద్రంలో జె వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంటి సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన 25.920లీ, విలువ రూ.27360,గల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి లింగేశ్వరబాబు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరకద్ర, మే 11: ఎలాంటి అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగన్న తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల పరిధిలోని అడవి అజీలాపూర్ గ్రామ సమీప వాగులో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తుండగా గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుడి మల్కాపూర్ గ్రామ సమీపంలో..

హన్వాడ: మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని గుడి మల్కాపూర్ గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. నవాబ్‌పేట మండలం సాకల్‌పల్లి గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ ట్రాక్టర్‌గా గుర్తించి అతడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉపాధి హామీ పనుల వద్దే ప్రచారం

- 15 రోజులుగా కూలీల వద్దకే వివిధ పార్టీల నాయకులు

- ముగిసిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారపర్వం


ఉపాధి కూలీల వద్ద సంక్షేమ పథకాలు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు మోపతయ్య

అచ్చంపేట, మే 11 : వేసవిలో రైతుల కు, రైతు కూలీలకు వ్యవసాయ పనులు లేకపోవడంతో అధికసంఖ్యలో ఉపాధి హామీ పనుల కోసం వెళ్తున్నారు. దాంతో గ్రామాలు ఉదయం సగానికి పైగా ఖాళీగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు గ్రామాలలో ప్రజలు లేక బోసిపోవడం కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామ ప్రజలు పనిచేసే చోటికే వివిధ పార్టీల నాయకులు వెళ్లి కూలీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసుకొని ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ తమ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయ్యే మేనిఫెస్టోను వివరించారు. కొన్ని పార్టీల నాయకులు ముందస్తుగా కూలీలకు సమాచారం ఇచ్చి కూలీడబ్బులు చెల్లిస్తామని మాట తీసుకొన్నాకనే ప్రచారంలో పాల్గొంటున్నారు. ఏది ఏమైనా ఈ పార్లమెంట్ ఎన్నికల సందడి గ్రామాల్లో కనిపించనేలేదని చెప్పవచ్చు.

నాగర్‌కర్నూల్‌ను.. టూరిజం హబ్‌గా చేస్తాం

- వనపర్తిలో నిర్వహించిన బీజేపీ జనసభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



భరత్‌ను గెలిపించాలని కోరుతున్న అమిత్‌షా; సభకు హాజరైన ప్రజలు

మహబూబ్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నల్లమల అటవీ ప్రాంతం, కృష్ణానదితో ఎన్నో సుందర ప్రదేశాలు ఉన్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌ను టూరిజం హబ్‌గా మారుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో శనివారం నిర్వహించిన బీజేపీ జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పనులు చేసిందని అన్నారు. రూ.820 కోట్లతో కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు జాతీయ రహదారిని మంజూరు చేసిందని, రూ.1,100 కోట్లతో కృష్ణానదిపై సోమశిల వద్ద ఐకానిక్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. జోగుళాంబ ఆలయాన్ని రూ.100 కోట్లతో ప్రసాద్ స్కీం కింద అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అయుష్మాన్ భారత్, ఉజ్వల, కిసాన్ సమ్మాన్ యోజన పథకాల కింద పార్లమెంట్ పరిధిలో లక్షల మంది లబ్ధిపొందుతున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా.. ప్రపంచ వ్యాప్తంగా దేశానికి గౌరవమైన స్థానం లభించాలన్నా.. కేంద్రంలో మోదీ సర్కారు ఉండటం అనివార్యమన్నారు. తెలంగాణలో 10 కంటే ఎక్కువ సీట్లు గెలిపిస్తే.. జాతి వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని కట్టడి చేసి, అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మార్చారని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్రంలో ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంచుతామని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. అంతకు ముందు వనపర్తి జడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడారు. సభలో బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్, నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రభారి ఎడ్ల అశోక్‌రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్నూరు రవీందర్, గద్వాల అధ్యక్షుడు ఎస్ రాంచంద్రారెడ్డి, వనపర్తి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్‌గౌడ్, బచ్చురాము, జ్యోతి పాల్గొన్నారు.

రాష్ట్ర సంపదను ప్రజలకు పంచుతాం

- పెబ్బేరు కార్నర్ మీటింగ్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మాట్లాడుతున్న భట్టి విక్రమార్క; చిత్రంలో మల్లు రవి, మేఘారెడ్డి, చిన్నారెడ్డి

పెబ్బేరు, మే 11 : ప్రజా ప్రభుత్వం రాష్ట్ర సంపదను ప్రజలకు పంచుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంపదను వారికే పంచుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని, పదేళ్లుగా దొర చేతుల్లో బానిసలుగా బతికామని, ఆత్మ గౌరవం లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, వారి ఆశలకు అనుగుణంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామం, దేశం బాగుంటుందని, ఎంత కష్టమైనా రైతులకు సాగునీరు అందించి కాపాడుకుంటామని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు గెలువబోతున్నామని, దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు మాత్రమే అవుతుందని, అప్పుడే ఒక ఆయన బస్సు యాత్ర చేపట్టి సోళ్లు కబుర్లు చెబుతూ తిరుగుతున్నాడని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్ చేయడానికి సహకరిస్తామని అన్నారు. భవిష్యత్తులో పెబ్బేరు నియోజక వర్గ అవకాశం ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, విజయవర్ధన్‌రెడ్డి, వెంకట్ రాములు, రంజిత్‌కుమార్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నవాబ్‌పేట, మే 11: ప్రైవేటు బ్యాంక్ ఒత్తిళ్లకు తాళలేక నవాబ్‌పేట మండలం దర్పల్లి గ్రామానికి చెందిన బాలమణి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబీకుల వివరాల ప్రకారం.. బాలమణి ఇంటి పేరుమీద కూతురు నర్సమ్మ పాలమూరులోని ఓ ప్రైవేట్ బ్యాంకులో రూ.తొమ్మిది లక్షల రుణం తీసుకుంది. వాయిదాలు చెల్లింపులో జాప్యం జరగడంతో బ్యాంకు అధికారులు బాలమణి ఇంటికి వచ్చి, ఒత్తిడి చేశారు. బాలమణి కూతురుకు తెలిపినా స్పందించకపోవడంతో శనివారం పురుగుల మందు తాగింది. జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.

దేశ రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, మే 11: దేశానికి కాంగ్రెస్ పార్టీ అయితేనే శ్రీరామరక్ష అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చిన్నారెడ్డి పట్టణంలో ప్రచారం చేశారు. డప్పుల మోత, టపాకులతో చిన్నారెడ్డికి ఆయా వార్డుల అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ మతం ముసుగులో ఎన్నికల బరిలో దిగిన బీజేపీకి దేశవ్యాప్తంగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, రానున్నది కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. విభిన్న మతాలు, విభిన్న కులాలు కలిగిన భారతదేశానికి నాయకత్వం వహించే సామర్థ్యం కలిగిన యువ నాయకుడు రాహుల్‌గాంధీ అని అన్నారు. అన్ని మతాలను, అన్ని కులాలను సమానంగా చూస్తు వారివారి మనోభావాలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న బీజేపీని ఓడించాలని ప్రజలను కోరారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి ప్రమాదం వాటిల్లుతుందన్నారు. బీజేపీకి లోపాయికారి ఒప్పందంతో బరిలోకి దిగిన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల తరువాత కనుమరుగవడం ఖాయమని, మునిగిపోతున్న బీఆర్ఎస్‌ను ఈసారి కేసీఆర్ కూడా కాపాడలేడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏఐసీసీ స్టేట్ హెల్త్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, పీసీసీ డెలిగేట్ శంకర్‌ప్రసాద్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం

- పదేళ్లు మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం : మంత్రి జూపల్లి


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, మే 11 : ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని, అందు కోసం అత్యధిక ఎంపీ స్థానాలను గెలిపించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. మన ప్రాంతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా పథకాలు అమలు కాలేదని, ఎన్నికల తరువాత అర్హులందరికీ వర్తిస్థాయని తెలిపారు. కార్యకర్తలు పట్టుదలతో ప్రచారం చేసి ఎంపీగా మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మతతత్వం పార్టీని ఓడించాలని మాయమాటలతో ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. అనంతరం సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐక్యమత్యంతో పనిచేసి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, సీపీఎం మండల కార్యదర్శి డీ బాల్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, సుదర్శన్‌రెడ్డి, గంగిరెడ్డి, వైఎస్ వెంకటయ్య, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజయ్య బసవరాజుగౌడ్, సీపీఎం నాయకుడు సీహెచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మే 11: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలు. 11 ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు మొత్తంగా 307 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 20 శాతం అదనంగా 1,476 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు 369, ఓపీవోలు 738మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 17,38,254 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 8,73,340 ఓటర్లు ఉన్నారు. పురుషులు 8,64,875 మంది, ఇతరులు 39 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. వనపర్తి నియోజకవర్గంలో 2,73,863 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,35,876 మంది పురుషులు, 1,37,984 మంది మహిళలు, ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్ కెమెరాలు, అవసరమైన చోట వీడియో తీయిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 307 పోలింగ్ స్టేషన్లకు 32 రూట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో హోం ఓటింగ్ కోసం 269 మంది దరఖాస్తు చేసుకోగా 254 మంది తమ ఓటు హక్కును తమ ఇంటి వద్దనే ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవలు నిర్వహించే సిబ్బంది 2,718 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లను ఆకర్షించడానికి వనపర్తి జిల్లాలో 7 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యువ ఓటర్లు, మరొకటి దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రచారం ముగిసింది..

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్


జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, మే 11: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి రాజకీయ పార్టీల ప్రచారం పరిసమాప్తం చేస్తు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం సాయంత్రం ఆరు గంటల తరువాత అభ్యర్థుల తరపున ప్రచారం కోసం వచ్చిన ఇతర ప్రాంతాల వారు నియోజకవర్గం వదిలి వెళ్లిపోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నుంచి పోలింగ్ రోజు సాయంత్రం ఆరు గంటల వరకు లిక్కర్ దుకాణాలు, కల్లు దుకాణాలు మూసి ఉంచాలని ఆదేశించారు. కౌంటింగ్ రోజు జూన్ 4వ తేదీ ఉదయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మద్యం షాపులు మూసి ఉంచాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధి చేసి చూపిస్తాం

- రాష్ట్ర కాంగ్రెస్ కల్లుగీత విభాగం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ వెల్లడి


అమరచింతలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అమరచింత, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ కల్లుగీత విభాగం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ అన్నారు. శనివారం అమరచింత మండలంలో వంశీచంద్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇక కేంద్రంలోను అధికారంలోకి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, శీలన్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యురాలు మార్క సరోజ , మండల, పట్టణ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించింది'

అమరచింత, మే 11: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మునిసిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు మోసపూరిత హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని ఆమె పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్ధతుగా ఆమె శనివారం పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ ప్రభుత్వం అభివృద్ధిని వదిలి మతాల మధ్య ఘర్షణ సృష్టిస్తుందని విమర్శించారు. తమ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ రాజేందర్ సింగ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ఎ రాజు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం


ఆత్మకూరు పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు, మే 11: దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పాలమూరు అభివృద్ధి కోసం డీకే అరుణ అహర్నిశలు కృషి చేస్తారని ఆత్మకూరు మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ అన్నారు. చివరి రోజు పార్లమెంట్ ప్రచారం సందర్భంగా శనివారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఆయా కాలనీలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ ప్రజల అభివృద్ధి నిమిత్తం నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశ ప్రజలకు సురక్ష పాలన అందించారని తెలిపారు. పాలమూరు బిడ్డగా డీకే అరుణను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సూరి, ఆనంద్, ఎద్దుల రాజు, ఎల్లన్న, శ్యామ్, చందు, రాము పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు కాంగ్రెస్‌తోనే పరిష్కారం

కొత్తకోట, మే 11 : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాకనే మొదటి తారీఖున ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమా చేస్తున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలలో రెండు డీఏలు ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఇస్తానని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు మొదటి తేదీన వేతనాలు రావాలంటే పాలమూరు, నాగర్‌కర్నూల్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను వంశీచంద్‌రెడ్డి, మల్లు రవిలను గెలిపించాలని కోరారు. సమావేశంలో పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి మాదన్న తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు భారీ బందోబస్తు


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

వనపర్తి క్రైం, మే 11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగే పోలింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రక్షిత కె.మూర్తి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సూచనలు చేవారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,233 మంది జిల్లా, కేంద్ర పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 556 పోలింగ్ కేంద్రాల్లో 103 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.1,40,78,000 నగదు, 2,523 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 184 లైసెన్స్‌డ్ కలిగిన ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 2,602 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన, వారిని భయభ్రాంతులకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాలో 144 సెక్షన్

జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లైన్ దాటి కేవలం ఓటు హక్కు వినియోగించుకునే వారే రావాలని ఇతరులు వస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే ఏ పార్టీ వారైనా వెంటనే సీ విజిల్ యాప్‌లో గాని, డయల్ 100 గాని, దగ్గర్లోని పోలింగ్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అప్పారెడ్డిపల్లి నాయకులు

ఖిల్లాఘణపురం/రేవల్లి, మే 11: ఖిల్లాఘణపురం మండలంలోని అప్పారెడ్డిపల్లి, రేవల్లి మండలంలోని చీర్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో.. కొత్తగొల్ల మల్లయ్య, సొంటం మల్లయ్య, మల్లేష్, కురువ రాములు, సొంట మల్లయ్య, కొత్తగొల్ల లక్ష్మయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

అదేవిధంగా రేవల్లి మండలంలోని చీర్కపల్లి గ్రామానికి చెందిన మండల మహిళా సంఘం అధ్యక్షురాలు శశికళ, బీఆర్ఎస్ నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి, బీఎస్పీ మండల ప్రధాన కార్య దర్శి శివ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్య క్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లేష్, కాంగ్రెస్ మండల నాయకులు సాయిచరణ్‌రెడ్డి, కృష్ణయ్య యాదవ్, మాసయ్య, తిరుపతయ్య, పరమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్ : మండలంలోని బండపల్లి గ్రామానికి చెందిన కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రఘుపతినాయుడు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జూపల్లి అరుణ్‌రావు, మల్లు సిద్ధార్థ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రవికుమార్, సింగిల్‌విండో మాజీ ఉపాధ్యక్షుడు ముంత భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఆటంకాలు జరగొద్దు

● పాలమూరు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు సేవాంగ్యాచో భూటియా


పోలింగ్ బూత్ అధికారులతో చర్చిస్తున్న పార్లమెంట్ ఎన్నికల అధికారి

ఆత్మకూరు/అమరచింత, మే11: పోలింగ్ కేంద్రాల వద్ద ఆటంకాలు జరగకుండా పకడ్బందీగా పోలింగ్ నిర్వహించాలని పాలమూరు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు సేవ్యాంగ్యాచో భూటియా అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 208, 209 పోలింగ్ కేంద్రాలను, అమరచింతలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లను ఆయన శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తాగునీరు, సరైన వెలుతురు దివ్యాంగులు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా వేసవికాలం ఉన్నందున నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని, ప్రథమ చికిత్స కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశ కార్యకర్తలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు తహసీల్దార్ రాజు, అమరచింత తహసీల్దార్ చాంద్‌పాషా, మునిసిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్అండ్‌బి ఏఈ రుకేందర్ రెడ్డి, ఆర్ఐ గోపాల్ తో పాటు బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి


అమరచింతలో బైక్ ర్యాలీ నిర్వహించిన సీపీఎం నాయకులు

అమరచింత, మే 11: పాలక ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. అమరచింత శ్రీకృష్ణనగర్‌లో జరిగిన కార్యక్రమానికి ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక పార్టీ అయినా బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రాజు, ఎల్ఐసీ రాజన్న, రామచంద్ర, భక్తి, ఏసన్న, జిలాని తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

ఆత్మకూర: మతతత్వ బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జూరాల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్ ఉపాధి కూలీలతో మాట్లాడారు. వామపక్ష పార్టీల ఉద్యమ ఫలితాల కారణంగా 2005లో ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డికి ఓటు వేసి హస్తం గుర్తును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్, అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, నాయకులు ఎర్రన్న, మోష, కుతుబ్,తో పాటు పలువురు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

అమరచింత : కాంగ్రెస్ పాలమూరు ఎంపీ అభ్యర్థికి మద్ధతుగా సీపీఎం ఆధ్వర్యంలో శనివారం అమరచింతలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన సీపీఎం నాయకులు బస్టాండ్ సెంటర్ నుంచి పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జీఎస్ గోపి, ఆర్ఎస్ రమేష్, బి.వెంకటేష్, ఎస్.అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్, అరుణ్, పాల్గొన్నారు.

పెద్దమందడి

పెద్దమందడి : గ్రామీణ ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ మండల సమన్వయ కర్త తూడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మొజర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని గెలిపిస్తే రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటస్వామి, వెల్టూరు శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల గణన జరిగితే బీసీలకు చట్టసభల్లో సీట్ల కేటాయింపు


సమావేశంలో మాట్లాడుతున్న రాచాల యుగంధర్‌గౌడ్

కొత్తకోట, మే 11 : చట్టసభల్లో బీసీ కులాలకు సీట్ల కేటాయింపు కోసం కుల గణన చేస్తానన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇద్దామని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్‌గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా బీసీ ఉన్నా న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సామాజిక ఆర్థిక సమగ్ర కుల గణన అంశంపై మొదటి సంతకం చేసి బీసీలకు రిజర్వేషనులు పెంచుతామన్న కాంగ్రెస్‌కు అండగా నిలుద్దామన్నారు. సమావేశంలో నాయకులు బోయోజ్, బాలనారాయణ, మహదేవన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మతం పేరుతో విద్వేష రాజకీయాలు

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్

పెబ్బేరు, మే 11 : దేశంలో బీజేపీ మతం పేరుతో విద్వేష రాజకీయాలు చేస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆరోపించారు. శనివారం పెబ్బేరు పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఈ దేశంలో అందరికి దేవుడు ఉన్నాడని, రాముడిపై బీజేపీకి పేటెంట్ ఉంది అన్నట్లుగా మత రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. గతంలో నరేంద్రమోదీ ఇచ్చిన హామీలను విస్మరించడంతో వాటిని ఎక్కడ ప్రజలు ప్రశ్నిస్తారోనని తెరపైకి రాముడని, మత రాజకీయాలు తెచ్చి ప్రజల దృష్టిని మరలుస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరగాలంటే బీఎస్పీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి బీసనోళ్ల ఏసోపును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గణపురం కృష్ణ, అంతటి నాగన్న, సత్యంసాగర్, ఎల్లస్వామి, ఎర్రంభరత్, గుడిసె ధర్మ, అశోక్, సామ్రాట్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి అండగా నిలవాలి


షాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ ప్రత్యూష

ఖిల్లాఘణపురం, మే 11: గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష అన్నారు. మండలంలోని షాపూర్, రుక్కన్నపల్లి, కోతుల కుంట తండా, సూరాయపల్లి, మానాజీపేట గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయకర్త నందిమల్ల అశోక్, నాయకులు కృష్ణయ్య, పురేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాగన్న ఉన్నారు.

చిన్నంబావిలో..

చిన్నంబావి, మే11 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి సతీమణి రాజాబాస్రీదేవి శనివారం మండలంలో కొప్పునూరులో ఇంటింటి ప్రచయారం చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి మల్లు రవి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇందులో భాగంగా బెక్కెం వెలగొండ వెల్టూర్ మియాపూర్ చెల్లపాడు పెద్దమారు అమ్మాయిపల్లి గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మందడి చిదంబర్‌రెడ్డి, గజ్జి ఈదన్న యాదవ్, బీచుపల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

అమరచింత, మే 11: బీజేపీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా శనివారం అమరచింతలో ఆ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ బీఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మేర్వ రాజు, పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, నాయకులు వెంకటేశ్వర్లు, మరాఠి అశోక్, నరాల నారాయణ తదితరులు ఉన్నారు.

నర్సులు మానవతామూర్తులు

వనపర్తి వైద్యవిభాగం, మే 11: రోగాల బారినపడి ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు సేవ చేసే మానవతామూర్తి నర్సు అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని టీజేఏసీ నాయకులు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు గిరిరాజాచారి, నాయికంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, బండారు శ్రీనివాసులు, బలేమియా, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు ఎందుకు వేయాలి

- టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి దస్తగిరి

వనపర్తి టౌన్, మే 11: మైనారిటీలను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మైనారిటీ వర్గం ఓటు ఎందుకు వేయాలని టీడీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి దస్తగిరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో టీడీపీ నాయకులు కొత్తగొల్ల శంకర్, డి బాలరాజు, గిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.